ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.పి.యస్ – శ్రీమతి అజిత వేజెండ్ల, ఐ.పి.ఎస్. (ఆర్ఆర్:2015), సహాయ పోలీస్ సూపరింటెండెంట్ – తేది.20.04.2019 నుంచి 25.05.2019 వరకు (36) రోజుల శిశు సంరక్షణ సెలవు - మంజూరు చేయడమైనది.

సాధారణ పరిపాలన (ఎస్.సి.సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య.916 తేది:25.04.2019

క్రింది వాటిని పరిశీలించండి:

1. జి.ఓ.ఆర్.టి. సంఖ్య.2261, సాధారణ పరిపాలన (ఎస్.సి.సి) శాఖ, తేది.22.10.2018
2. పోలీసు డైరెక్టర్ జనరల్ (పోలీసు దళాధిపతి) ఆంధ్రప్రదేశ్ వారి లేఖ.458/జి4/2019, తేది.17.04.2019 తో పాటు శ్రీమతి అజిత వేజెండ్ల, ఐ.పి.ఎస్. (ఆర్.ఆర్.2015), సహాయ పోలీస్ సూపరింటెండెంట్ వారి ధరకాస్తు, 28.03.2019

>><<

ఉత్తర్వు:

పై సూచిక 1లో మంజూరు చేసిన మాతృత్వపు సెలవునకు కొనసాగింపుగా, అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955 ప్రకారము, శ్రీమతి అజిత వేజెండ్ల, ఐ.పి.ఎస్. (ఆర్.ఆర్.2015), సహాయ పోలీస్ సూపరింటెండెంట్ వారికి తేది 20.04.2019 నుంచి 25.05.2019 వరకు (36 రోజులు) శిశు సంరక్షణ సెలవు మంజూరు చేయడమైనది మరియు తేది.26.05.2019 న గల సాధారణ సెలవును వాడుకొనుటకు అనుమతించడమైనది.

2. F.R.26 (b) (II) ప్రకారం, శ్రీమతి అజిత వేజెండ్ల, ఐ.పి.ఎస్. (ఆర్.ఆర్.2015), సహాయ పోలీస్ సూపరింటెండెంట్ ను ప్రస్తుత జీతం నందు కొనసాగిస్తూ ఆమె సెలవులో వెళుతున్నారని ధృవీకరించబడింది.

3. పై సెలవు కాలము నందు, సహాయ పోలీస్ సూపరింటెండెంట్, రాజమహేంద్రవరం పట్టణం, దక్షిణ జోన్ కు గాను తగు ఇంచార్జ్ ఏర్పాటులను చేసుకోనవలసినదిగా పోలీస్ డైరెక్టర్ జనరల్ (పోలీస్ దళాధిపతి), ఆంధ్రప్రదేశ్ వారిని ఆదేశించడము అయినది.

4. సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత, శ్రీమతి అజిత వేజెండ్ల, ఐ.పి.ఎస్. (ఆర్.ఆర్.2015) వారిని మరల సహాయ పోలీస్ సూపరింటెండెంట్, రాజమహేంద్రవరం పట్టణం, దక్షిణ జోన్ గా తిరిగి నియమించడమైనది.

5. చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారు, సదరు ఐ.పి.ఎస్. అధికారి సర్వీసు రిజిస్టర్ లో, పై శిశు సంరక్షణ సెలవు నమోదు చేయవలసిందిగా కోరడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

ఎల్.వి. సుబ్రహ్మణ్యం
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ఈ క్రింది వారికి
శ్రీమతి అజిత వేజెండ్ల, ఐ.పి.ఎస్. (ఆర్.ఆర్.2015), సహాయ పోలీస్ సూపరింటెండెంట్, రాజమహేంద్రవరం పట్టణం, దక్షిణ జోన్
(పోలీస్ డైరెక్టర్ జనరల్ (పోలీస్ దళాధిపతి), ఆంధ్రప్రదేశ్, మంగళగిరి ద్వారా)
పోలీస్ డైరెక్టర్ జనరల్ (పోలీస్ దళాధిపతి), ఆంధ్రప్రదేశ్, మంగళగిరి
ప్రతి క్రింది వారికి:
చెలింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, విజయవాడ
ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ &ఇ),
ఆంధ్రప్రదేశ్, అమరావతి

// ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి (ఎస్. సి)